క్లుప్తంగా

కాంగ్రెస్‌లో చేరికలు


పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

మంథని: మంథని మండలం విలోచవరం గ్రామపంచాయతీ మాజీ ఉప సర్పంచ్ కోర వేన రవి ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్‌ఎస్‌కు చెందిన సుమారు 30 మంది కాంగ్రెస్‌లో చేరారు. గ్రామంలో ఏర్పాటు కార్యక్రమంలో ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు మంథని రాజేశం, ముస్కుల సురేందర్‌రెడ్డి, కొటం నారాయణ, ఎరుకల ప్రవీణ్, కుడుదుల వెంకన్న ఉన్నారు.

సమష్టిగా పనిచేద్దాం


సమీక్ష నిర్వహిస్తున్న ఈఈ సుచరణ్

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టడానికి అందరూ సమష్టిగా పని చేయాలని నగరపాలక సంస్థ ఈఈ సుచరణ్ ఆదేశించారు. ఆర్‌వో రాయలింగు, సూపరింటెండెంట్ మనోహర్, డీఈ జమీల్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్యాంతో ఈఈ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. వర్షాలతో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. గోదావరి నదిలోకి వరద నీరు భారీగా చేరుతోందని, ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుంచి దిగువకు గేట్లు ఎత్తి నీటిని వదులుతున్నారని తెలిపారు. గోదావరి నది సమీపంలోని సమ్మక్క సారలమ్మ ఘాట్ దగ్గర ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం సమ్మక్క సారలమ్మ ఘాట్స్, గోదావరి బ్రిడ్జి, నీటి ప్రవాహాన్ని పరిశీలించారు.

చెత్తను తొలగించారు


చెత్తను తొలగిస్తున్న శానిటరీ సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ లక్ష్మీపురం, ఎల్కలపల్లి గేట్ గ్రామంలో కార్పొరేషన్ శానిటరీ సిబ్బంది చెత్త తొలగించకపోవడంతో పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. కాగా గురువారం సాక్షిలో 'పందులు స్వైరవిహారం' చేస్తున్నాయని కథనం ప్రచురించింది. స్పందించిన శానిటరీ సూపర్‌వైజర్ సారయ్య శుక్రవారం సిబ్బందితో చెత్తను తొలగించారు. పందుల నిర్వహణదారులకు నోటీసులు అందిస్తామని ఆయన తెలిపారు. చెత్తను తొలగించేందుకు కృషి చేసిన 'సాక్షి'కి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

వర్షంలో కొనసాగిన కార్మికుల నిరసన


నిరసన తెలుపుతున్న సంఘాల నాయకులు

జ్యోతినగర్: అలవెన్సుల పెంపుదల కోసం ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్న నిరసన దీక్షలు వర్షంలో సైతం కొనసాగాయి. శుక్రవారం ప్రాజెక్టు లేబర్ గేట్ రోడ్‌లో ఎన్టీపీసీ కాంట్రాక్టు కార్మిక సంఘాల యునైటెడ్ ఫోరం ఆధ్వర్యంలో నిరసన దీక్షలను కొనసాగిస్తున్న క్రమంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడారు. 10రోజులుగా కార్మికులు ఎండలో, వర్షంలో సైతం చేస్తున్న దీక్షలు యాజమాన్యానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కార్మికుల నిరసన కార్యక్రమాలు శాంతియుతంగా చేస్తున్నప్పటికీ యాజమాన్యం ఎందుకు పట్టించుకోవడం లేదో తెలియజేయాలని ప్రశ్నించారు. సమావేశంలో కార్మిక సంఘాల యునైటెడ్ ఫోరం నాయకులు పాల్గొన్నారు.

హెల్త్ వెల్‌నెస్ సెంటర్లకు నిధులు

జూలపల్లి: మండలానికి మూడు హెల్త్ వెల్‌నెస్ సెంటర్ల నిర్మాణానికి నిధులు కేటాయిస్తూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉత్తర్వులు విడుదల చేయగా, స్థల కేటాయింపుపై ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ రమాదేవి సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం ఒక్కో సబ్ సెంటర్ భవన నిర్మాణానికి రూ.20లక్షల నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. పెద్దాపూర్, వెంకట్రావుపల్లె, వడ్కాపూర్ గ్రామాల్లో వెల్‌నెస్ సెంటర్ భవనాలు నిర్మించేందుకు ఆయా గ్రామాల సర్పంచులు స్థలాలను గుర్తించాలని కోరారు. ఎంపీడీవో వేణుగోపాలరావు, డీటీ అబూబకర్, మండల వైద్యాధికారి సంపత్ రెడ్డి పాల్గొన్నారు.


ఓదెల: కొలనూర్‌లో నిండుకుండలా ఊరచెరువు


ఎలిగేడు: హుస్సేన్‌మియావాగు లోలెవల్ బ్రిడ్జి వద్ద వరద నీరు

నిండుకుండలా చెరువులు

- వరుసగా కురుస్తున్న వర్షాలతో దూకుతున్న అలుగులు
- పొంగుతున్న వాగులు

ఓదెల: రెండురోజులుగా కురుస్తున్న వర్షాలతో మండలంలో చెరువులు, కుంటలు నిండుకుండలా మారాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో మండలంలోని కనగర్తి, పొత్కపల్లి, కొలనూర్, గోపరపల్లె, ఓదెల గ్రామాల్లోని చెరువులు కుంటలు నిండాయి. ఆయా చెరువుల కింద భూములను రైతులు సాగు చేస్తున్నారు. వ్యవసాయ బావులలో భూగర్భజలాలు పెరగటంతో వరినాట్లు వేయడంలో రైతులు నిమగ్నం అయ్యారు.

చెరువులు, కుంటల్లోకి వరదనీరు

ఎలిగేడు: మండలంలో రెండు, మూడురోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని చెరువులు, కుంటల్లో వర్షపునీరు చేరింది. చెరువులు జలకళ సంతరించుకున్నాయి. ధూళికట్ట–వడ్కాపూర్ గ్రామాల మధ్యగల హుస్సేన్‌మియావాగులో లెవల్‌బ్రిడ్జిపై వరద నీరు ప్రవహిస్తోంది. రాకపోకలకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉంది.


గోపరపల్లె చెరువు


ఓదెల: నాంసానిపల్లెలో నిండిన చెరువు


ఎలిగేడు: ధూళికట్ట ఊరచెరువు

'రేవంత్‌రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలి'


నిరసన తెలుపుతున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

ఎలిగేడు: మండలంలోని సుల్తాన్‌పూర్ క్లస్టర్ పరిధిలోని సుల్తాన్‌పూర్ రైతువేదికలో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి శుక్రవారం రైతన్నా మేలుకో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు మూడుగంటల విద్యుత్ ఇస్తే సరిపోతుందని మాట్లాడిన పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రాష్ట్ర రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ రైతులతో తీర్మానం చేశారు. తొమ్మిదేళ్ల పాలనలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఎంపీపీ తానిపర్తి స్రవంతి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ నరినేని సుధాకర్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ గోపు విజయభాస్కర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మాడ కొండాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ సర్పంచులు భూర్ల సింధూజ, తంగెళ్ల స్వప్న, ఎంపీటీసీ తూడి లక్ష్మి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, క్లస్టర్ పరిధిలోని రైతుబంధు కోఆర్డినేటర్లు సంజీవరావు, అశోక్‌రెడ్డి, మల్లారెడ్డి, రవీందర్‌రావు, మాజీ సర్పంచ్ పెద్ది సమ్మయ్య, బీఆర్‌ఎస్ అనుబంధ సంఘ నాయకులు సుల్తాన్‌పూర్, బుర్హాన్‌మియాపేట, శివపల్లి, నర్సాపూర్ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను నమ్మితే పథకాలు మాయం

జూలపల్లి: రాష్ట్రంలో 50 ఏళ్లు పాలించి, 3గంటల కరెంటు ఇచ్చి రైతులను అరిగోస పెట్టిన కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో భూస్థాపితం చేయాలని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని తేలుకుంట రైతువేదికలో శుక్రవారం రైతన్న మేలుకో కార్యక్రమాన్ని ఎంపీటీసీ కత్తెర్ల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించగా ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం తేలుకుంట రైతులు తమ గ్రామ సమీపంలో ఉన్న రామప్ప చెరువు కింద ఉన్న కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. సర్పంచ్ సొల్లు పద్మ శ్యాం, ఎంపీపీ రమాదేవి, జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మన్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు నర్సింహయాదవ్, వైస్ ఎంపీపీ రమేశ్, ఉపసర్పంచ్, నర్సింగం, బీఆర్‌ఎస్ మండల గౌరవాధ్యక్షుడు చొక్కారెడ్డి, ఎలిగేడు పీఏసీఎస్ అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి, సర్పంచులు బంటు ఎల్లయ్య, కుమ్మరికుంట ఎంపీటీసీ తమ్మడవేని మల్లేశ్ యాదవ్ పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

సీఎం కేసీఆర్ చిత్రపటానికి కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మన్, రైతువేదిక వద్ద అన్నదాతలతో కలిసి క్షీరాభిషేకం చేశారు. నాయకులు శాతల్ల కాంతయ్య, దండె వెంకటేశం, అమరగాని శ్రీనివాస్, పిల్లి భూమయ్య, శ్యాం ఉన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

సుల్తానాబాద్: వర్షాలతో ప్రమాదాలు పొంచి ఉన్నాయని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత రమేశ్‌గౌడ్ అన్నారు. కాలనీల్లో శుక్రవారం పర్యటిస్తూ ప్రజలను చైతన్యపరిచారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 4రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలు మునిగే అవకాశాలు ఉన్నాయన్నాయని జాగ్రత్తగా ఉండాలన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కరెంటు స్తంభాలను ఎట్టి పరిస్థితుల్లో తాకకూడదని, భారీ వృక్షాల కింద ఉండవద్దన్నారు. నీరు నిలిచిన ప్రాంతాలను గుర్తించి మున్సిపల్ సిబ్బందితో ఎప్పటికప్పుడు తొలగిస్తున్నామన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

సుల్తానాబాద్: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత కోరారు. స్వచ్ఛ శుక్రవారం సందర్భంగా డ్రైడే ఫ్రైడే నిర్వహించారు. నీటి నిల్వ ఉంచుకోవద్దని, చుట్టుపక్కల టైర్లు వివిధ రకాల పరికరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఇంటి యజమానులదేనన్నారు.

ప్రజలెవరూ గోదావరి వైపు వెళ్లొద్దు


ముస్త్యాలలో పర్యటిస్తున్న సీఐ అఫ్జలుద్దీన్

యైటింక్లయిన్‌కాలనీ: భారీ వర్షాల కారణంగా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, ప్రజలెవరూ గోదావరి వైపు వెళ్లొద్దని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కు సమాచారం అందించాలని గోదావరిఖని టూటౌన్ రెండో సీఐ అఫ్జలుద్దీన్ కోరారు. రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో శుక్రవారం సర్పంచ్ లావణ్యతో కలసి పర్యటించారు. సీఐ గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. విద్యుత్ పోల్స్‌ను ఎవరూ ముట్టుకోవద్దని, రైతులు పొలాల వద్దకు వెళ్లొద్దని కోరారు. మత్స్యకారులు సైతం నదివైపు వెళ్లకుండా ఉండాలన్నారు. వారి వెంట టూటౌన్ పోలీస్ సిబ్బంది, నాయకులు ఉన్నారు.

కార్మికుల వేతనాలు పెంచాలి


పెద్దపల్లిలో కొనసాగుతున్న సమ్మె

పెద్దపల్లిరూరల్: కర్ణాటక, కేరళ, ఏపీ మాదిరిగా కార్మికుల వేతనాలు పెంచాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముత్యం రావు, కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఖాజా డిమాండ్ చేశారు.

కమాన్‌పూర్: పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మె శుక్రవారం 16వ రోజుకు చేరింది. కార్మికులు కళ్లకు నల్లగుడ్డలు కట్టుకొని నిరసన తెలిపారు.

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని పెగడపల్లి గ్రామంలో అధికారులు డేలీ లేబర్‌తో పారిశుద్ధ్య పనులు చేయిస్తుండగా పారిశుద్ధ్య కార్మికులు అడ్డుకున్నారు. యూనియన్ మండల అధ్యక్షుడు కలవేన గట్టయ్య, కార్మికులు పాల్గొన్నారు.

జూలపల్లి: స్థానిక ఎంపీడీవో కార్యాయలం ముందు చేపట్టిన దీక్షా శిబిరంలో గ్రామాల నుంచి వచ్చిన పంచాయతీ కార్మికులు మోకాళ్లపై కూర్చుని నిరసన తెలిపారు. పంచాయతీ కార్మిక సంఘం మండల గౌరవాధ్యక్షుడు ఆసంపెల్లి బాణయ్య, అధ్యక్షుడు వైద్య సంపత్‌కుమార్, కారోబార్ల సంఘం మండల అధ్యక్షుడు పురుషోత్తం, కార్మికులు పాల్గొన్నారు.

ఎలిగేడు: జీపీ కార్మికులు వేపాకు తింటూ నిరసన తెలిపారు. జీపీ ఉద్యోగ, కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఇరుగురాల లచ్చయ్య పాల్గొన్నారు.

మంథని: మంథని ఎంపీడీవో కార్యాలయం ఎదుట కార్మికులు చేస్తున్న సమ్మె 16 రోజుకు చేరింది. ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. పంచాయతీ ఉద్యోగుల కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కాసిపేట అశోక్, పార్టీల నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ చిరు వ్యాపారులకు రెయిన్‌కోట్లు అందజేత

గోదావరిఖనిటౌన్: పట్టణంలోని గోదావరి అర్బన్ బ్యాంక్ 10వ వార్షికోత్సవం సందర్భంగా బ్యాంక్ మేనేజర్ బలరాంరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం శివాజీనగర్‌లో చిరు వ్యాపారులకు రెయిన్‌కోట్లు అందజేశారు. రామ్‌రెడ్డి, సిద్ధం శ్రీధర్, రాకేశ్ పాల్గొన్నారు.

◆ ఓటరు జాబితాలో పొరపాట్లు ఉండొద్దు

పెద్దపల్లిరూరల్: ఓటరు జాబితా రూపకల్పనలో పొరపాట్లకు అవకాశం లేకుండా చూడాలని ఆర్డీవో మధుమోహన్ అన్నారు. పెద్దపల్లిలో శుక్రవారం బీఎల్‌వో, సూపర్‌వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఓటరు జాబితాలో ఉన్న పేర్ల ప్రకారం ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. తహసీల్దార్ వెంకటలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ విజేందర్ ఉన్నారు.

◆ సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా చర్యలు చేపట్టాలి

కమాన్‌పూర్: ప్రస్తుతం వర్షాలు పడుతున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పంచాయతీ, వైద్య సిబ్బంది తగు చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి రాహుఫ్‌ఖాన్ సూచించారు. మండలంలోని జూలపల్లి గ్రామంలో శుక్రవారం ఆయన పర్యటించారు. ఎంపీడీవో విజయ్‌కుమార్, సర్పంచ్ బొల్లపెల్లి శంకర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ వైద్య సిబ్బంది ఉన్నారు.

◆ ఆర్థికసాయం అందజేత

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ–2 ఏరియాలో సింగరేణి ప్రైవేట్ కాంట్రాక్ట్ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న రామగిరి శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఆర్జీ–2 ఏరియా వాహనాల ఓనర్ అసోసియేషన్ తరఫున రూ.11వేలు శుక్రవారం మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. నాగరాజు, శ్రీనివాస్, యుగేందర్, ఉదయ్, శరత్ పాల్గొన్నారు.

◆ ప్రజా ఆశీర్వాదయాత్ర కాదు 'ప్యాకేజీ యాత్ర'

పాలకుర్తి: రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ను అబాసుపాలు చేసేందుకే కొందరు బీఆర్‌ఎస్ నాయకులు నియోజకవర్గంలో ప్రజా ఆశీర్వాద యాత్ర పేరుతో ప్యాకేజీ యాత్ర నిర్వహిస్తున్నారని పాలకుర్తి సర్పంచ్, బీఆర్‌ఎస్ మండల దళిత సంఘం నాయకులు దుర్గం జగన్, ముల్కల కొమురయ్య ఆరోపించారు. బసంత్‌నగర్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బయ్యపు మనోహర్‌రెడ్డి ఎమ్మెల్యేగా పోటీ చేయాలంటే తన సొంత నియోజకవర్గమైన మంథనిలో పోటీ చేయాలన్నారు. సమావేశంలో నాయకులు నెరువట్ల తిరుపతి, కాంపెల్లి రాయలింగు, బడుగు మహేందర్, హరీశ్ ఉన్నారు.

◆ రోడ్లను అభివృద్ధి చేయాలి

జ్యోతినగర్: రామగుండం కార్పొరేషన్ పలు డివిజన్లలోని రహదారులు చెరువులను తలపిస్తున్నాయని, పట్టించుకునేవారు కరువయ్యారని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి గోలివాడ ప్రసన్నకుమార్ ఆరోపించారు. అన్నపూర్ణకాలనీలోని అంతర్గత రహదారులపై ఉన్న గుంతల్లో శుక్రవా రం చేపలు పట్టే గాలాలు వేసి, బురదరోడ్లపై మొక్కలు నాటి నిరసన చేపట్టారు. నాయకులు సంపత్ కుమార్, నందయ్య, రాంచందర్, రామస్వామి, నరేశ్, లస్మమ్మ, దుర్గమ్మ, నాగమణి, సరిత, లక్ష్మి, సత్తెమ్మ, స్వరూప, స్వప్న, ప్రమీల, నాగమ్మ పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ ఓటింగ్, వీవీ ప్యాట్‌లపై అవగాహన


ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానంపై అవగాహన

రామగుండం: ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధి విధానాలు, వీవీ ప్యాట్ల నిర్వహణ, అధికారులు అనుసరించాల్సి విధానాలు తదితర అంశాలపై అదనపు కలెక్టర్ ప్రియాంక శుక్రవారం రాత్రి రామగుండం తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. అసెంబ్లీ పరిధిలో పర్యటించే మొబైల్ డెమో వ్యాన్‌ను ప్రారంభించారు. తహసీల్దార్ జాహెద్‌పాషా, నయాబ్ తహసీల్దార్ కిరణ్ పాల్గొన్నారు.

అభివృద్ధిలో పాలకవర్గం విఫలం


మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

జ్యోతినగర్: రామగుండం కార్పొరేషన్ మూడో డివిజన్‌లోని జంగాలపల్లె, న్యూపోరట్‌పల్లి ప్రాంతాల్లో రామగుండం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నజీమ్‌తో పాటు పలువురు యువజన కాంగ్రెస్ నాయకులు పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ప్రచారానికి తప్ప అభివృద్ధి చేయడంలో పాలకవర్గం విఫలమైందని ఆరోపించారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఏదైనా సమస్య ఉంటే తెలియజేయాలని కోరారు. రోడ్డుపై నిలిచి ఉన్న వర్షపు నీటిని అండర్ గ్రౌండ్ డ్రైనేజీలోకి మళ్లించి సమస్య పరిష్కరించారు. కార్యక్రమంలో మెహ్రాజ్, అజయ్, జనగామ శివ, కనకరాజు, రమేశ్ పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాల పరిశీలన


పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మమతారెడ్డి


లోతట్టు ప్రాంతం పరిశీలనలో అధికారులు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలో కురుస్తున్న వర్షాలతో శిథిలమైన ఇండ్లు కూలే ప్రమాదముందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మమతారెడ్డి, కమిషనర్ శ్రీనివాసరెడ్డి కోరారు. పెద్దపల్లిలోని తెనుగువాడ, పెద్దమ్మనగర్, రంగంపల్లి తదితర ప్రాంతాల్లో శుక్రవారం వరద పరిస్థితులను పరిశీలించారు. వర్షాలతో ఇబ్బందులు పడే ప్రజల కోసం అత్యవసర సేవలందించేందుకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేశామని, సెల్ నెంబరు 99885 56162కు సమాచారం అందించాలన్నారు. కౌన్సిలర్లు కొలిపాక శ్రీనివాస్, బూతగడ్డ సంపత్, సరేశ్, మేనేజర్ శివప్రసాద్, టీపీవో అభినవ్, ట్రాఫిక్ సీఐ సత్యనారాయణ, ఎస్సై మహేందర్ ఉన్నారు.

ధర్మారం మండలంలో..

ధర్మారం: మండలంలో మూడురోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రాని పరిస్థితి నెలకొంది. శుక్రవారం ఉదయం కురిసిన వర్షానికి వాగుల నుంచి వరద తాకిడి మొదలైంది. దీంతో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జయశీల, తహసీల్దార్ కేవై ప్రసాద్ బృందం మండలంలోని నందిమేడారం, చామనపల్లి గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులతో చర్చించారు. మేడారంలోని లోతట్టు ప్రాంతం తెనుగుపల్లెకు వస్తున్న వరదనీటిని రెండు బాహుబలి మోటార్లతో ఎప్పటికప్పుడు నీటిని మేడారం రిజర్వాయర్‌లోకి తరలిస్తున్నారు. చామనపల్లి గ్రామ సమీపం నుంచి మండలంలోని కొత్తూరు, న్యూచామనపల్లి, కటికనపల్లి గ్రామాల నుంచి వస్తున్న వరదనీరు చామనపల్లి మీదుగా రిజర్వాయర్‌లోకి చేరుతుంది. దీంతో అధికారుల సూచన మేరకు సర్పంచ్ తిరుపతి ఒర్రెలలో అడ్డుగా నిలిచిన చెత్తను తొలగించే చర్యలు చేపట్టారు. దీంతో వరద నీరు కోతకు గురికాకుండా నేరుగా రిజర్వాయర్‌లోకి వస్తోంది. మండలంలోని గ్రామాల్లో చెరువులు, కుంటల్లోకి వరద నీరు చేరుతోంది. ఆర్ఐ వినోద్, సర్పంచ్ తిరుపతి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మిట్ట తిరుపతి, రాసూరి శ్రీధర్ పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు పరిష్కరించాలి


స్థానికులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ లత

రామగుండం: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీవర్షాల మూలంగా పట్టణ పరిధిలోని 22వ డివిజన్ అయోధ్యనగర్ కాలనీలోని అంతర్గత రహదారులు వరద నీటితో ముంచెత్తాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం స్థానిక కార్పొరేటర్ కౌశిక లత కాలనీలో పర్యటిస్తూ కాలనీవాసులతో మాట్లాడి సమస్యలు తెలుసుకుంటున్నారు. అంతర్గత రహదారులు పూర్తిగా గుంతలమయమై వర్షపు నీటితో నిండిపోగా పలుమార్లు నగర మేయర్, కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని కార్పొరేటర్ ఆరోపించారు. మున్సిపల్ అధికారులు డివిజన్లలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని కార్పొరేటర్ కోరారు.

ఎమ్మెల్యేగా ఒకసారి అవకాశం కల్పించండి


మాట్లాడుతున్న మనాలీ ఠాకూర్

పాలకుర్తి: కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు ఎమ్మెల్యేగా ఒక అవకాశం ఇచ్చి గెలిపించుకోవాలని ఆయన సతీమణి మనాలి ఠాకూర్ కోరారు. పాలకుర్తి మండల పరిధిలోని బసంత్‌నగర్, కొత్తపల్లి గ్రామాల్లో శుక్రవారం ఇంటింటా తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో అమ్ముల కుమారస్వామి, మల్లెత్తుల కోటేష్, వాసుదేవరావు, సామంతుల అజయ్, గాదె సుధాకర్, అరుణ్ పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడిగా అంజయ్య


సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

జ్యోతినగర్: ఎన్టీపీసీ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా రావికంటి అంజయ్య ఎన్నికల్లో విజయం సాధించారు. శుక్రవారం అన్నపూర్ణకాలనీలోని చిలుకలయ్య ఆలయ సమీపంలోని హాలులో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో సుద్దాల రమేశ్, రావికంటి అంజయ్య పోటీపడ్డారు. అంజయ్యకు 52 ఓట్లు, సుద్దాల రమేశ్‌కు 46 ఓట్లు రాగా ఆరు ఓట్ల ఆధిక్యంతో అంజయ్య విజయం సాధించినట్లు ఎన్నికల కమిటీ సభ్యులు రావికంటి ఈశ్వర్, ఒల్లాల సురేశ్, వెంకటేశ్వర్లు ప్రకటించారు. అనంతరం అంజయ్యను సన్మానించారు.

ట్రినిటీలో వీడ్కోలు హంగామా


విద్యార్థినుల నృత్య ప్రదర్శన

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని ట్రినిటీ ఇంజనీరింగ్ కాలేజీలో శుక్రవారం ఎంబీఏ విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. అకడమిక్ డైరెక్టర్ అశోక్‌కుమార్, ఏవో సురేశ్, రాజిరెడ్డి, ఆరిఫ్, రామ్మోహన్, కౌసల్య, రమేశ్, శ్రీలత, సాయి, శ్రావణి పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నియంత్రణకు ఫ్రైడే డ్రైడే

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ ప్రగతినగర్‌లో శుక్రవారం రామగుండం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే నిర్వహించారు. శానిటరీ సూపర్‌వైజర్ ఆడెపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రగతినగర్‌లో బోళ్ల వాడలో ఇంటింటికీ తిరుగుతూ నీరు నిలిచిన పూల కుండీలు, ప్లాస్టిక్ డబ్బాలు, నీటి తొట్లలో నీటిని పారబోశారు. అందరూ ఇంటి పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలని కోరారు. ఆర్పీ అరుణ, శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.